**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**
**తేదీ : 02 ఆగస్టు, 2018.**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయం : రాష్ట్రంలో ప్రజాసంఘాల నాయకులు అలాగే పార్టీ నాయకులపై పెట్టిన రౌడీషీట్‌లపై విచారణ జరిపి ఎత్తివేయాలని కోరుతూ...**

రాష్ట్రంలో పార్టీ, ప్రజాసంఘాల నాయకులపై జిల్లాల్లో పోలీసులు అక్రమంగా రౌడీషీట్లను తెరిచి వేధిస్తున్నారు. రాజ్యాంగం కల్పించిన (ప్రజాసమస్యలపై ఆందోళనలు చేసే) హక్కులను నిరాకరించేలా పోలీసుల చర్యలు ఉన్నాయి. ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు ప్రజా సమస్యలను పరిష్కరించి సమస్యలపై జరిగే ఆందోళనలను నివారించాల్సిందిపోయి పోలీసులను వినియోగించి అణచివేయాలని చూస్తోంది. ఈ పద్ధతి మారాలని కోరుతున్నాం. నాయకుల పేర్లు, అడ్రస్సులతో సహా వివరాలు పేర్కొంటున్నాం. తమరు విచారణ జరిపించాలని కోరుతున్నాం. వాస్తవాల ఆధారంగా వ్యవహరించాలని కోరుతున్నాం. సమస్యలపై ఆందోళనలు చేసినందుకు సంఘ వ్యతిరేకులుగా ముద్రవేసి కేసులు పెట్టడాన్ని కక్షతో వ్యవహరించినట్లుగానే భావించాల్సి వుంటుంది. వ్యవహరించడం సరైంది కాదని విజ్ఞప్తి చేస్తున్నాం.

**(1)** శ్రీకాకుళం జిల్లాలో నిర్వాసితుల సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న జి. సింహాచలంపై హిరమండలం పోలీసు స్టేషన్‌లో రౌడీషీట్ తెరిచారు. ఈయన సిపిఐ(యం) జిల్లా కమిటీ సభ్యుడు.

***(వివరాలు : గంగారపు సింహాచలం తండ్రి (లేటు) సన్యాసి, ఇరపాడు, పొత్తూరు (మం), శ్రీకాకుళం జిల్లా, ఫోన్‌నెం: 9676347171) హిరమండలం ప్రాజెక్టు పరిధిలో 2 కిలోమీటర్ల దూరం వెళ్లకూడదు. 56 రోజులు జైలుకు పంపించారు. వంశధార, బి.ఆర్.ఆర్. ప్రాజెక్టు నిర్వాసితులకు ప్యాకేజీ అడిగారని ఆర్డీవో గారిమీద దాడిచేసారని 353 కేసు నమోదు చేశారు. 2017 సం॥లో మొత్తం 20 కేసులు, హిరమండలం పోలీసు స్టేషన్‌లో రౌడీషీటు తెరిచారు. రౌడీషీట్‌కు తోడు గృహ నిర్బంధం కూడా చేశారు.***

**(2)** పశ్చిమ గోదావరి జిల్లాలో బుట్టాయిగూడెం మండలంలో అన్యాక్రాంతమవుతున్న గిరిజన భూ సమస్యలపై కృషి చేస్తున్న కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు, సిపిఐ(యం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అందుగుల ఫ్రాన్సిస్‌పై బుట్టాయిగూడెం పోలీసులు రౌడీషీటు తెరిచారు.

***(వివరాలు : రాజీవ్ నగర్ కాలనీ, బుట్టాయిగూడెం (మం), ప॥గో॥ జిల్లా. ఫోన్ : 9490098573 – రౌడీషీటు ఓపెన్ చేసింది డిసెంబర్ 2014. బుట్టాయిగూడెం పోలీసు స్టేషన్ పరిధిలో, 2016సం॥లో***

(.....2వ పేజీ)

*ఇతని వివరాలు, వేలిముద్రలు తీసుకుని, వారం వారం స్టేషన్‌కు వచ్చి సంతకాలు పెట్టాలి అని చెప్పారు. స్టేషన్ బయట ఇతర రౌడీషీట్లలో ఉన్నవారి ఫోటోలతోపాటు ఈయన ఫోటో కూడా పెట్టి ఫ్లెక్సీ వేలాడదీశారు)*

**(3)** నెల్లూరు జిల్లాలో మున్సిపల్, రైసుమిల్లు కార్మికుల సమస్యలపై పనిచేస్తున్న మాజీ కార్పొరేటర్, సిపిఐ(యం) జిల్లా కమిటీ సభ్యుడు మరియు సిఐటియు జిల్లా అధ్యక్షులు కత్తి శ్రీనివాసులు(40సం॥)పై 2018 ఫిబ్రవరిలో రౌడీషీట్ తెరిచారు.

*(వివరాలు : తండ్రి సుబ్బరామయ్య, ఇంటినెం. **28-10-434**, గాంధీ గిరిజన కాలనీ, వెంకటేశ్వరపురం, నెల్లూరు, పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా. ఫోన్ నెం. **9394791101**)*

**(4)** కర్నూలు జిల్లా కల్లూరు మండలం పాణ్యం డివిజన్ సిపిఐ(యం) కార్యదర్శి అయిన జి.రామకృష్ణ ***(అడ్రస్సు: జి.రామకృష్ణ, తండ్రి జి.మద్దిలేటి, అడ్రస్సు ముజఫర్‌నగర్, కల్లూరు ఎస్టేట్, కల్లూరు మండలం కర్నూలు జిల్లా. ఫోన్ నెం. 82470078939).*** పైన అన్యాయంగా రౌడీషీటు తెరిచారు. 2016-17 శకునాల భూనిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించకుండా రైతుల భూముల స్వాధీనం చేసుకొన్న దానిమీద ఆందోళన చేసినదానికి కేసులు జైళ్ళపాలు చేశారు. రౌడీషీటు తెరిచారు.

**(5)** కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండల కార్యదర్శి జి.నాగన్నలపై (2018సం॥లో) రౌడీషీట్ తెరిచారు. ***(అడ్రస్సు: కేతవరం గ్రామం, ఓర్వకల్లు మండలం, కర్నూలు జిల్లా ఫోన్ నెం. 6281198346)***

*(వివరాలు : ఓర్వకల్లు మండలం, శకునాల, గని గ్రామాల్లో సోలార్ ప్రాజెక్టు వల్ల భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించటానికి అనేక ఆందోళనలు, జరిగాయి. ఈ ఆందోళనల్లో జి.రామకృష్ణ, నాగన్నలపై తీవ్రమైన నిర్భంధం కొనసాగింది. చాల సెక్షన్ల కేసులు బనాయించి సబ్‌జైలుకు పంపారు. ఈ నేపథ్యంలో ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామంలో మహిళలకు, పాఠశాల విద్యార్థినులకు ఇబ్బందికరమైన ప్రదేశాల్లో పెట్టిన మద్యం దుకాణాలను ఎత్తివేయాలని పార్టీ, మహిళాసంఘం ద్వారా అనేక రూపాల్లో ఆందోళనలు జరిగాయి. ఈ సందర్భంగా జి.రామకృష్ణ, నాగన్నలపై హత్యాప్రయత్నం కేసులు బనాయించి సబ్‌జైలుకు పంపారు. ఆ తరువాత రౌడీషీటర్లుగా కేసులు బనాయించి పోలీసులు వేధిస్తునే ఉన్నారు.)*

**(6)** కర్నూలు జిల్లా కర్నూలు నగరం జోహాపురం ఏరియా సిపిఐ(యం) నాయకుడు మరియు ఆటో వర్కర్స్ యూనియన్ ప్రధాన బాధ్యతల్లో ఉన్న మారెల్ల రామాంజనేయులు అలియాస్ విజయ్‌పై రౌడీషీట్ తెరిచారు.

*(వివరాలు : మారెల్ల రామాంజనేయులు అలియాస్ విజయ్ (ఇంటినెం. **69-205** ఎ జోహరాపురం, కర్నూలు నగరం, కర్నూలు జిల్లా ఫోన్ నెం. **7989288013**) జోహరాపురంలో పార్టీ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు, రాస్తారోకోలు, ధర్నాలు జరిగాయి. రాజకీయ కక్ష సాధింపుకోసం జోహరాపురంలో గడ్డివాములు తగులబెట్టారని టి.జి.వెంకటేష్ తప్పుడు కేసులు బనాయించి సబ్‌జైలుకు పంపారు. పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉద్యమాలు చూసి సహించలేక ఇతనిపై రౌడీషటర్ ప్రారంభించి పోలీసులచే వేదింపులకు గురిచేస్తున్నారు.)*

(.....3వ పేజీ)

(7) నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండలం పెనుబల్లి గ్రామ మాజీ సర్పంచి, సిపిఐ(యం) పార్టీ మండల కార్యదర్శి ముత్యాల గురునాథం (61సం॥)పై రౌడీషీటు పెట్టారు. ఈయన వ్యవసాయం చేసే రైతు. నెల్లూరు జిల్లా పార్టీ కమిటీ సభ్యుడు.

***(వివరాలు : చేపల మార్కెట్ వీధి, ముంబాయి రోడ్, బుచ్చిరెడ్డిపాలెం మండలం, పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా. ఫోన్ నెం. 9440374096)***

(8) నెల్లూరు జిల్లా రూరల్ నియోజకవర్గ సిపిఐ(యం) కమిటీ సభ్యుడు,జిల్లా ప్రజానాట్యమండలి నాయకుడు. వీర్ల శ్రీనివాసులు (50సం॥లు)పై రౌడీషీటు తెరిచారు.

***(వివరాలు : వీర్ల శ్రీనివాసులు, తండ్రి మస్తానయ్య, ఎ.బ్లాక్, సుందరయ్య కాలనీ, కనుపర్తిపాడు పోస్ట్, నెల్లూరు, పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా. ఫోన్ నెం. 9866507147)***

(9) విజయనగరం జల్లాలో కార్మికుల సమస్యలపై పనిచేస్తున్న సిపిఐ(యం) డివిజన్ కమిటీ సభ్యులు జె.విశ్వనాథరాజుపై గరివిడి పోలీసు స్టేషనులో రౌడీషీటు తెరిచారు. **(అడ్రస్సు: టీచర్స్ కాలనీ గరివిడి గ్రామం& మండలం, విజయనగరం జిల్లా. ఫోన్‌నెం. 9492928247)** ***(వివరాలు : బొబ్బిలి డిఎస్పీ కార్యాలయంలో ప్రతివారం సంతకం చేయాలి)***

(10) విజయనగరం సిపిఐ(యం) జిల్లా కమిటీ సభ్యులు అంబళ్ళ గౌరినాయుడుపై 1996లో గరివిడి పోలీసు స్టేషన్‌లో రౌడీషీట్ తెరిచారు. **(అడ్రస్సు : ఎ.గౌరీనాయుడు, తండ్రి (లేటు) పాపయ్య, పెబర్తి గ్రామం, పోస్ట్, శ్రీరామ్‌నగర్ ఎస్.వో., గుర్ల మండలం, విజయనగరం జిల్లా. ఫోన్ నెం. 9240139207)**

***(వివరాలు : బొబ్బిలి డిఎస్పీ కార్యాలయంలో ప్రతివారం సంతకం చేయాలి)***

పైన పేర్కొన్న వారు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామ్యబద్దంగా పనిచేసే సిపిఐ(యం) నాయకులే. ఏ ఒక్క సందర్భంలోనైనా అసాంఘిక కార్యకలాపాల్లో పాల్గొనలేదు. ఏ ఒక్కరూ వ్యక్తిగత ప్రయోజనాలకోసం చట్టాన్ని ఉల్లంఘించనూలేదు. కేవలం ప్రజల పక్షాన నిలబడ్డారన్న కారణంతోనే పోలీసులు వీరిపై కక్షసాధింపు చర్యలకు పూనుకున్నారు. ప్రభుత్వం చట్ట ప్రకారం వ్యవహరించాలని, మీరు వీటిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి అక్రమంగా పెట్టిన రౌడీషీట్లను తొలగించాలని కోరుతున్నాను.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి